# COURSE OUTCOME

# Telangana Tribal Welfare Residential Degree College (B)

# Boath @ Adilabad

## తెలుగు శాఖ

## అభ్యసన ఫలితాలు

B.A., B.Com, మరియు B.Sc.లలో తెలుగు నేర్చుకోవడం విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

### SEM-I మరియు SEM-II

- ❖ ప్రాచీన తెలుగుసాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగు సాహిత్యంలో ఆదికవి నన్నయ కాలంనాటి భాషసంస్కృతులను, ఇతిహాస కాలంనాటి రాజనీతి విషయాల పట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు.
- ❖ శివకవుల కాలంనాటి మతపరిస్థితుల్ను, భాషావిశేషాలను గ్రహిస్తారు. తెలుగు నుడికారం, సామెతలు, లోకోక్తులు మొదలైన భాషాంశాల పట్ల పరిజ్ఞానాన్ని పొందగలరు.
- ❖ పదాల విభజన, పదబంధాలు, వాక్యాల నిర్మాణం మరియు భాష యొక్క నిర్మాణం గురించి నేర్చుకుంటారు.
- ❖ B.A., B.Com, మరియు B.Sc.లలో తెలుగు నేర్చుకోవడం వల్ల విద్యార్థులు ప్రాచీన మరియు ఆధునిక సాహిత్యం రెండింటినీ నేర్చుకునే అవకాశం లభిస్తుంది, ఇది సౌందర్య భావాలను మరియు నైతిక విలువలను పెంపొందించడానికి మరియు భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడానికి సహాయపడుతుంది.

### SEM-III మరియు SEM- IV

- ✓ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటారు మరియు ఇది విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి సహాయపడుతుంది.
- ✓ విద్యార్థులు కవిత్వంలో నైతిక, మానవీయ విలువలను తెలుసుకుంటారు.
- ✓ తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేయడం వలన మానసిక వికాసంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా కలుగుతుంది.

- ✓ సహజకవి పోతన గారి కవితామాధుర్యాన్ని, ఆంధ్ర మహాభాగవతంలోని శ్రీ మహా విష్ణువు దశావతారాలను తెలుసుకుంటారు.
- ✓ గతంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంత రచయితల గురించి విద్యార్థులకు అవగాహన కలుగుతుంది.

## SEM- V మరియు SEM- VI

- ❖ తెలుగు సాహిత్య అభ్యసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు.
- ❖ విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజికవ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు. తెలుగుభాషలోని కీలకాంశాలైన 'వర్ణం–పదం–వాక్యాల' ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ, వాగ్రూప– లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు.
- ❖ భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతోపాటు వినియోగించడం నేర్చుకుంటారు. రచనా, భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు.
- ❖ ప్రాచీన పద్యరచనతో పాటు ఆధునిక కవిత, కథ, వ్యాసం, మొదలైన సాహిత్యప్రక్రియల నిర్మాణాలకు సంబంధించిన సిద్ధాంత విషయాలను నేర్పడంతో పాటు వారిలో రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు.
- ❖ సృజన రంగం, ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.
- ❖ అనువాద రంగంలో నైపుణ్యం సంపాదించగలరు.
- ❖ ఆంగ్లభాష ప్రభావం కారణంగా తెలుగులో వచ్చిన ఆధునిక సాహిత్యాన్ని, దాని విశిష్టతను గుర్తిస్తారు.
- ❖ సమకాలీన ఆధునిక సాహిత్య ప్రక్రియలైన "వచన కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శ"లపై అవగాహన పొందుతారు.
- ❖ భావకవిత, అభ్యుదయ కవితా లక్ష్యాలను గూర్చిన జ్ఞానాన్ని పొందుతారు. అస్తిత్వవాద ఉద్యమాల పుట్టుకను, వాటి ఆవశ్యకతను గుర్తిస్తారు.
- ❖ కథాసాహిత్యం ద్వారా సామాజిక చైతన్యాన్ని పొందుతారు. సిద్ధాంతాల ద్వారా కాకుండా, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా సిద్ధాంతాన్ని సమీక్షించగలరు.
- ❖ ఆధునిక తెలుగు కల్పనా సాహిత్యం ద్వారా సామాజిక, సాంస్కృతిక, రాజకీయ చైతన్యాన్ని పొందుతారు.